



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 15 మే 2025 పేజీలు 8





రైతాంగానికి మేలు చేయాలన్నదే..

# ప్రభుత్వ ఆలోచన

**దేశంలో ఉన్న మంచి స్టార్టప్‌లను రాష్ట్రంలో కూడా అమలు కావాలి**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**విజయవాడ బ్యూరో, మే 14, మేజర్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీఎఫ్ఎస్టీ సహకారంతో మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో బుధవారం వర్క్ షాపు నిర్వహించారు. రాష్ట్రంలో లైవ్ స్టాక్ పరిస్థితి ఎలా ఉంది, రైతుల భాగస్వామ్యం, ఏ విధంగా పురోభివృద్ధి సాధించాలి, రైతులకు లాభాలను టెక్ ఏఐ 2.0 కాన్క్లేవ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మేధోమథనం ఎలా తీసుకురావాలి అనే విషయా లపై చర్చించడం జరిగింది. రెండో రోజు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ స్టార్టప్ ప్రతినిధులు ముఖ్యంగా పౌల్ట్రీ రంగంలో

మిగతా 2లో

# ప్రజలకు మెరుగైన సేవలు





**ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా గుర్తు వచ్చేది పోలీస్లే..**

**దాతలు ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తి చేయడం చాలా సంతోషం**

**నూతన ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో పాత పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థకు రాగా, కనీసం విధులు నిర్వహించడానికి కూడా ఏమాత్రం ఆస్కారం లేని ఆ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించాలని తలపెట్టగా స్థానిక దాతల సహకారంతో నిర్మాణ దశ పూర్తి చేసుకున్న ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ

2

కృష్ణాజిల్లా చరిత్ర చాటి చెప్పేలా...

# మసులా బీచ్ ఫెస్ట్



**బందరు ముఖచిత్రాన్ని మార్చేలా ఏర్పాట్లు**

**నాలుగు రోజుల పాటు బీచ్ ఫెస్ట్ వెల్ నిర్వహిస్తాం**

**క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యం**

**ఇదే స్ఫూర్తితో బందరును పర్యాటక కేంద్రంగా మారుస్తా**

**బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేలా మసులా బీచ్ ఫెస్టివల్‌ను వినియోగించుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ పరిసరాల్లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్ట్ ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. జూన్ మొదటి వారంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్ట్ డైరెక్టర్ రమణతో ప్రత్యేకంగా చర్చించి మచిలీపట్నాన్ని గేట్ వే ఆఫ్ అమరావతి అనే నినాదం ప్రతిబింబించేలా ఆర్చ్ నిర్మించాలని సూచించారు. అదే సమయంలో కృష్ణా జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా స్థానిక ఉత్పత్తులైన పెడన కలంకారీ వస్త్రాలు,

మిగతా 2లో

# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు

**త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ అమలు**

**రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేస్తాం**

**3 నెలలకోసారి ఆప్కో ద్వారా చేనేత దుస్తుల కొనుగోలు**

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట**

**వారానికోసారి చేనేత దుస్తులు ధరించడంపై విస్తృత ప్రచారం**

**సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగం**

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

ఉపాధి హామి పనుల లక్ష్యాల సాదనలో..

# నిర్లక్ష్యాన్ని సహించను

**లక్ష్యాల సాదనలో వెనుకబడితే చర్యలు తప్పవు..**

**ఉపాధి హామిలో ఉద్యాన పంటల పనులకు ప్రాధాన్యతనివ్వండి**

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

మిగతా 2లో...



**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా శ్రామికులకు 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని లక్ష్య సాధనలో నిర్లక్ష్యాన్ని

(మొదటిపేజీ తరువాయి)



### ఉపాధి హామి పనుల లక్ష్యాల సాదనలో..

## నిర్లక్ష్యాన్ని సహించను

సహించనని, పనుల నిర్వహణలో వెనుకబడితే చర్యలు తప్పవని, శ్రామికులకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లాలో చేపడుతున్న పనుల ప్రగతి పై బుధవారం నీటి యాజమాన్య సంస్థ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, మండలాభివృద్ధి అధికారులు, పంచాయితీరాజ్ రూరల్ డవలప్‌మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా శ్రామికులకు పని కల్పించి వారికి ఆర్థిక ఊతం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చడంలో ఎటువంటి ఆలసత్వం వహించిన సహించేది లేదన్నారు. ఈ ఏడాది శ్రామికులకు 80 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు కేవలం 13.40 లక్షల పని దినాలను మాత్రమే కల్పించడం పట్ల ఆసంతృప్తిని వ్యక్తం చేస్తున్నా నన్నారు. బుతుపవనాల అగమనం ప్రభావం వల్ల త్వరలో వర్షాలు పడతా యని వాతావారణ శాఖ సూచనల నేపధ్యంలో పనులను మరింత వేగవం తం చేసి లక్ష్య సాదన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, చందర్లపాడు, రెడ్డిగూడెం విసన్నపేట, ఏ కొండూరు మండలాలలో లక్ష సాదన ఆశించిన స్థాయిలో లేదని ఆయా మండలాల అధికారులు మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలనే లక్ష్యంగా నిర్ధేశించా మని, ఇప్పటివరకు 572 కుంటలు పూర్తి చేయడం జరిగిందని, వివిధ దశలలో ఉన్న 2,012 పంట కుంటల నిర్మాణాలను రానున్న జూన్ నాటికి నూరు శాతం పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామి పనులలో ఉద్యాన పంటల పనులకు ఆర్థిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉద్యాన పంటల సాగుకు కనీసం 20 ఎకరాలను గుర్తించి మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలను పండిరచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 4 వేల ఎకరాలలో ఉద్యాన పంటలను చేపట్టాలన్న లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1200 ఎకరాలు గుర్తించడం జరిగిందని మిగిలిన భూమిని గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటలను చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలని ఉపాధి హామి పనుల ద్వారా ఉచితంగా రైతులు ఉద్యాన పంటల సాగును చేపట్టవచ్చునన్న సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని రైతులు ముందుకు వస్తే ఉపాధి హామి పనుల ద్వారా మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం నుండి మొక్కలు నాటి సంరక్షించేందుకు పని దినాలను కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సరాసరి 294 రూపాలయ మాత్రమే శ్రామికులకు లభిస్తుందని చేపట్టబోయే పనుల ద్వారా ప్రభుత్వం నిర్ధేశించిన 307 రూపాయల దినశరి వేతనం తప్పనిసరిగా లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండు వేసవిని దృష్టిలో పెట్టుకుని వేకువజామునే పనులు మొదలు పెట్టి 10 గంటల సమయానికి పనులను నిలిపి వేయాలన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో శ్రామికులకు వేసవి షేడ్‌లను, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డ్కెరెక్టర్ ఎ. రాము, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు పి. బాలాజీ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డియంఎఫ్ విజయకుమారి, మండలాభివృద్ధి అధికారులు, ఉపాధి హామి, ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు







(మొదటిపేజీ తరువాయి)

మంత్రి వంగలపూడి అనిత ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఏలూరు రేంజ్ ఐ.జి.పి. అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్.గంగా ధరరావు,,పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ,ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు. స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సహకారంతో స్థానిక దాతలయిన సజ్జ వెంకటేశ్వరరావు ఇతర దాతల సహకారంతో సుమారు 1 కోటి 30 లక్షలు వెచ్చించి సర్వహంగులతో, కార్పొరేట్ భవనాన్ని తలపించేలా నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించగా, ఈరోజు ఆ పోలీస్ స్టేషన్ భవనాన్న ప్రారంభోత్సవం గావించారు. మొదటగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన హోమ్ మిని స్టర్‌కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలుకగా, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని హోమ్ మినిస్టర్ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏలూరు రేంజ్ ఐజిపి జివిజి అశోక్ కుమార్ పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, దాతలతో కలిసి ఆవిష్కరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఆలోచనతో ప్రశాంత వాతావరణంలో, సువిశాల ప్రాంగణంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. 5750 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన పోలీస్ స్టేషన్ లో గల, ఎస్సై గదిని, ఉమెన్ వెయిటింగ్ హాల్ను, రిసెప్షన్ కౌంటర్ ను, స్టేషన్ రైటర్ గదిని, కౌన్సిలింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, లాకప్ రూములను హోమ్ మంత్రి, అతిథులు పోలీస్, రెవెన్యూ అధికారులు, దాతలు సందర్శించి ప్రారంభించి వాటిని పరిశీలించి ఎంతో సంతృప్తి వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా హోం మంత్రి వి.అనిత మాట్లాడుతూ పోలీసుల పై ఎంత వ్యతిరేక ఆలోచన ఉన్నప్పటికీ, ఏదైనా సమస్య వచ్చినా, కష్టం వచ్చినా క్షణం మాత్రం ఆలస్యం లేకుండా గుర్తు వచ్చేది పోలీస్లే.. అలాంటి ఎంతో విశిష్ట సేవలు అందించే పోలీసు అధికారులు సిబ్బంది పని చేసే చోటు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని సదుపాయాలు కలిగి ఉండాలనే లక్ష్యంతో, ఎమ్మెల్యే స్థానిక దాతలు స్పందించి ముందుకు వచ్చి ఈ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తి చేయడం చాలా సంతోషం దాయకం. రెండు కోట్ల బడ్జెట్ అవసరం పడిన ఈ స్టేషన్ నిర్మాణం కేవలం కోటి 30 లక్షలతోనే పూర్తి చేయడం అభినందించగలిగిన అంశమన్నారు.నేరాలు అరికట్టే విధానంలో సీసీ కెమెరాలు, డ్రోన్లను విరివిగా ఉపయోగిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా చూడడమే కాక సంఘవిద్రోహకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలకు పూర్తిపారదర్శకమైన పోలీసింగ్ అందించాలంటే వారు పనిచేసే చోటు ఆహ్లాదంగా ఉంటేనే పని ఒత్తిడి లేకుండా విధులు నిర్వర్తించగలరని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు, పోలీస్ స్టేషన్‌లు, పోలీస్ సంక్షేమానికి ఇతర కట్టడాలు చేయడానికి ముందుంటామని, పోలీస్ యొక్క సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉందని తెలిపారు. ఐజిపి మాట్లాడుతూ.ప్రజా సమస్య లను పరిష్కరించే నేపథ్యంలో ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణం ఇంత అదనపు హంగులతో నిర్మించడం ఎంతో అభినందించదగిన అంశమని, ఈ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ప్రజలకు న్యాయం అందించేలా ఇస్తారని ఆశిస్తున్నాను అన్నారు.ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతి ఇచ్చి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయడానికి సహకారం అందించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాకి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవి జి అశోక్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలుస్టేషన్ నిర్మాణం గురించి అడిగిన వెంటనే వెనకడుగు వేయకుండా నిధులు సమకూర్చి సర్వాంగ సుందరమైన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి, నిర్మాణాన్ని పూర్తి చేసి పూర్తిస్థాయిలో విధుల నిర్వహణకు అనుకూలంగా స్టేషన్ ను తయారు చేసి ఇచ్చిన ఎమ్మెల్యేకి, స్థానిక దాతలకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

అనుకున్న దానికన్నా ఎంతో విశాలమైన వాతావరణంలో సిబ్బంది విధులు నిర్వహించేందుకు వీలుగా పోలీస్స్టేషన్ సిద్ధం చేయడం ఎంతో అభినందించదగినదని, డిఎస్పీ, సిఐ, ఎస్ఐ కి స్టేషన్ నిర్మాణం పూర్తయ్యేంత వరకు వారు చేసిన కృషి చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. సామాన్య ప్రజలు వారికి కష్టం వస్తే పోలీస్ స్టేషన్ ని ఆశ్రయిస్తారని, ప్రజలకు సంపూర్తి న్యాయం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని విధులలో ఉత్వ ప్రతిభ కనబరుస్తూ, నేరాలు నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు.ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం శరవేగంగా పూర్తిచేసుకుని ఈ రోజు ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీఆశయం గొప్పదని, ఈ ఆశయం వల్లే పోలీస్ స్టేషన్ భవనం త్వరితగతిన రూపుదిద్దుకుందనీ, మండలంలో నలుమూలల ఉన్న ప్రజలు వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కు రావడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో వారి సమస్యలను పోలీసువారికి తెలియజేసే ఈ క్రమంలో వారికి సరైన సదుపాయాలు ఉండాలని, పోలీస్ స్టేషన్ నిర్మాణానంతరం ఫిర్యాదుదారులు చక్కటి వాతావరణంలో వారి సమస్యలను తెలుసుకునే విధంగా పోలీస్ స్టేషన్ నిర్మాణం రూపుదిద్దుకుంది ఈ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.అనంతరం హోం మంత్రికి, మంత్రికి, ఐ జి పికి, ఎస్పీకి, ఎమ్మెల్యకి, స్థల, నిర్మాణ దాతలకు దాతలకు, పోలీసు అధికారులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.





## రైతాంగానికి మేలు చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన

(మొదటిపేజీ తరువాయి)

రైతులు అనుసరించాల్సిన సాంకేతికతను, డైరీ స్టార్టప్, పిగ్గరీ స్టార్టప్ లాంటి వాటిపై ప్రజెంటేషన్ ను అందించారు. రాష్ట్రంలో పశువుల పెంపకంలో రైతులు చేపడుతున్న విధానాలు, గొర్రెలు, మేకల పెంపకంలో తమ అనుభ వాలను రైతులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులకు ఏవిధంగా లాభం చేకూరుతుంది, రైతులకు ఎంత మేరకు ప్రయోజనం కలు గుతుందో అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతు లకు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న సహకారంపై ప్రత్యేకంగా అడిగి తె లుసుకున్నారు. దేశంలో ఉన్న మంచి స్టార్టప్‌లను రాష్ట్రంలో కూడా అమలు చేసి రైతాంగానికి మేలు చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. ముం దుగా ముఖ్యమంత్రి అధికారులతో కలిసి మూడు పుస్తకాలను ఆవిష్కరిం చారు. అనంతరం బయో లుంపివ్యాక్సిన్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయు డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్ మెంట్, ఫిషరీస్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర నాయుడు, జీఎఫ్ఎస్టీ డెరెక్టర్లు ఠక్కర్, కుటుంబరావు, సీఈవో సంజీవరావు, పశువుల పెంపకం రైతులు, వివిధ స్టార్టప్ ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

# కలబంద, కొబ్బరిలతో వేడి, తేమ ప్రభావం నుండి జుట్టుకు రక్షణ






**విజయవాడ, మే 14, మేజర్ న్యూస్ :** వేసవి నెలలు సమీపిస్తున్నట్లు, వేడి, తేమ జుట్టుకు ఎక్కువ నష్టం కలిగించగలవు. ఈ కాలంలో, జుట్టు పొడిగా మారడం, విరిగిపోవడం వంటి సమస్యలు సాధారణంగా ఎదురయ్యే సమస్యలుగా మారిపోతాయి, ఫలితంగా జుట్టు ఆరోగ్యంగా కాకుండా మసకబారినట్లు కనిపిస్తుంది. వేడి, తేమ జుట్టుకు కలిగించే హానిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సూర్యకిరణాలు, అధిక ఉష్ణోగ్రతలు జుట్టు సహజ ఆర్ద్రతను హరించడంతో, పొడితనం, నాజుకత్వం, విరిగిపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. అందుకే, వేసవి సమయంలో జుట్టులో తేమను నిలుపుకోవడం అత్యంత అవసరమవుతుంది. డాక్టర్ శిల్పా వోరా, చీఫ్ ఆర్ అండ్ డీ ఆఫీసర్, మారికో ఇలా అన్నారు, జుట్టు సంరక్షణలో ప్రఖ్యాత నిపుణురాలు, వేడి, తేమ యొక్క కఠిన ప్రభావాల నుండి జుట్టును రక్షించుకోవడంలో రెండు కీలక పదార్థాలను ఉపయోగించే పద్ధతిని పంచుకుంటున్నారు: కలబంద, కొబ్బరి. ఈ పరిపూర్ణ పరిష్కారం, తేమను లాక్ చేయడం ద్వారా మీ జుట్టును తీవ్రంగా పోషించే ప్రత్యేకమైన కలయిక కలబంద, దాని హైడ్రేటింగ్, సూథింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది, ప్రత్యేకంగా వేసవిలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కలబందతో సమృద్ధిగా ఉన్న ఈ నూనె, జుట్టు నుండి తేమ నష్టాన్ని నివారించడంలో/ జుట్టులో తేమను లాక్ చేయడంలో సహాయపడుతుంది, తద్వారా జుట్టు గమనించదగ్గ విధంగా మృదువుగా, సున్నితంగా, నిర్వహించడానికి సులభతరం అవుతుంది. డాక్టర్ వోరా ఇలా తెలిపారు, "మీ జుట్టు మృదువుగా, హైడ్రేటెడ్/పోషితంగా ఉండేలా చూసుకోవడానికి, పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ మీ జుట్టు సంరక్షణ దినచర్యకు సరైన అదనంగా ఉంటుంది. దీని తేలికపాటి, అంటుకోని ఫార్ములా పోషణను అందించి, వేసవి అంతా మీ జుట్టును 2 రెట్లు మృదువుగా, సాఫీగా చేస్తుంది. తేలికపాటి షాంపూతో కడగడానికి ముందు జుట్టు కోసం నూనెను సుమారు 30 నిమిషాలు పని చేయనివ్వండి.వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను నిలుపుకోవటానికి, చుండ్రును నియంత్రించడానికి, జుట్టును మృదువుగా, పోషణగా ఉంచడానికి సహాయపడుతుంది."

# నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించండి






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించాలని చీఫ్ సిటీ ప్లానర్స్ సంజయ్ రత్నకుమార్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అదేశాల మేరకు బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్‌లో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ పట్టణ ప్రణాళిక సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రెటరీ దగ్గర నుండి అసిస్టెంట్ సిటీ ప్లానర్ వరకు ఫీల్డ్ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఫీల్డ్‌లో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మాస్టర్ ప్లాన్ ప్రకారంగా విధులు నిర్వహించాలని, నిర్మాణం జరుగుతున్న ప్రతి భవనానికి కచ్చితంగా గ్రీన్ మ్యాట్ ఉండాలని, కన్స్ట్రక్షన్ అండ్ డెమోలేషన్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, సెంట్రల్ మీడియన్లో మెయిన్ రోడ్లలో ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు ఏమన్నా ఉన్నచో వెంటనే తొలగించాలని అన్నారు. తాజాగా నిర్వహించిన టౌన్ వెండింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరిస్తూ వీధి వ్యాపారస్తులకు, వీధి వ్యాపారస్తుల చట్టం ప్రకారం ఉన్న రెడ్ జోన్, యంబర్ జోన్, గ్రీన్ జోన్లను గుర్తించేందుకు పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి విజయవాడ నగర పరిధిలోగల వీధులన్నీ జోన్లు వారీగా విభజించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు మోహన్ బాబు, రాంబాబు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'మిక్కి'కు అంత్యక్రియలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్‌లో సుమారు 11 సంవత్సరాల పాటు స్నిపర్ డాగ్ గా విశేష సేవలంధించి, బుధవారం వయసు రీత్యా పోలీసు డాగ్ 'మిక్కీ (14)' తుదిశ్వాస విడిచింది. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మిక్కి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన మిక్కి భౌతికకాయానికి అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్, ఎ.సి.పి. కృష్ణం రాజు, ప్రేమ్ కుమార్, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు పోలీసు డాగ్ మిక్కి పార్థీవ దేహానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీస్ జాగిలం " మిక్కి " ఇది లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందింది. ఇది ది.06.05.2012వ తేదీన జన్మించింది. దీన్ని హైదరాబాదులోని ఐ.ఐ.టి.ఎ, ఐ.ఎస్.డబ్ల్యూ. శిక్షణ సెంటర్‌లో డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.హెచ్.సి-412, పి.నాగరాజు ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్సప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించడం, అదే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించే గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ముఖ్య అతిధులకు పుష్ప గుచ్ఛాలను అందించడంలో నేర్పుగా వ్యవహరించడం లలో మిక్కి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 11 సంవత్సరాల పాటు మిక్కి తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించుట ద్వారా వివిధ బందోబస్తులలో, ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించిన మిక్కికి ది.17.05.2024 తేదీన పధవీ విరమణ చేయడం జరిగింది. అనంతరం బుధవారం వయసు రీత్యా తుదిశ్వాస విడిచింది.




## గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్

**విజయవాడ, మే 14, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ విభాగాన్ని నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి, బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది. ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది. అన్ని ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు.

## హార్పిక్ డ్రైన్ ఎక్స్పర్ట్‌తో విప్లవాత్మకమైన ఆవిష్కరణను ప్రారంభించిన హార్పిక్




**విజయవాడ, మే 14, మేజర్ న్యూస్ :** ప్రముఖ అంతర్జాతీయ వినియోగదారు ఆరోగ్యం, పరిశుభ్రతా కంపెనీ రెకిట్, సరికొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్పర్ట్ తో తమ డ్రైన్ క్లీనర్ శ్రేణిలో విప్లవాత్మకమైన కొత్త సూత్రీకరణను విడుదల చేసింది. ఈ నవీన ఉత్పత్తి సౌకర్యాన్ని పునః నిర్వచిస్తోంది. కేవలం 15 నిముషాల్లో కిచెన్ డ్రైన్స్ అడ్డంకులను తొలగించే భారతదేశపు అత్యంత వేగవంతమైన డ్రైన్ క్లీనర్‌తో వినియోగదారులకు కేటాయిస్తుంది. ఈ ఉత్పత్తి అత్యంత కఠినమైన కిచెన్ క్లాగ్స్‌కు కూడా వేగవంతమైన, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుందని రెకిట్ హైజీన్ దక్షిణాసియా మార్కెటింగ్ డైరెక్టర్ గౌతమ్ రిషి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోజూవారీ జీవితాన్ని సులభదరం చేసి, దేశవ్యాప్తంగా పరిశుభ్రతా ప్రమాణాలను మెరుగుపరిచే ఉన్నతమైన ఉత్పత్తులను అందించడానికి తమ నిబద్ధతకు కొత్త హార్పిక్ డ్రైన్ ఎక్స్పర్ట్ ఒక నిరూపణ అని ఆయన వెల్లడించారు.

## త్వరలో లాంచ్ కానున్న స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ 4 స్మార్ట్ ఫోన్ ఐక్యూ నియో 10





**విజయవాడ, మే 14, మేజర్ న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన నూతన ఐక్యూ నియో 10 స్మార్ట్ ఫోన్‌ను మే 26, 2025న భారత్‌లో విడుదల చేయనుంది. ప్రధానంగా మల్టీటాస్కింగ్ యువ ప్రొఫెషనల్స్, ప్రారంభ జాబ్బర్లను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ నియో 10 ఈ విభాగంలో భారతదేశం యొక్క వేగవంతమైన స్మార్ట్ఫోన్, ఇది ఫ్లాగ్షిప్-స్థాయి పనితీరు, సృజనాత్మకత, వేగాన్ని డ్యూయల్ చిప్ శక్తితో అందిస్తుంది. ఫ్లాగ్షిప్-గ్రేడ్ వేగం, సామర్థ్యాన్ని అందించే స్నాప్డ్రాగన్ 8ఎస్ జెన్ 4 ప్రాసెసర్ను కలిగి ఉన్న భారతదేశపు మొదటి స్మార్ట్ఫోన్ ఇది. ఐక్యూ యొక్క యాజమాన్య సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ 1 తో జతచేయబడిన ఇది 2.42 మిలియన్లకు పైగా ఆకట్టుకునే ఏయన్టీయూ బెంచ్ మార్క్ స్కోరును కలిగి ఉంది, ఇది దాని విభాగంలో అంచనాలను పునర్నిర్వచించింది. 7000 ఎంఎం2 వేపర్ కూలింగ్ ఛాంబర్తో స్మార్ట్ఫోన్లో సెగ్మెంట్ యొక్క 144 ఎఫ్పిఎస్ గేమింగ్ మాత్రమే ఉంది. నియో10 కేవలం 0.809 సెంటీమీటర్ల మందంతో 7000 ఎంఏహెచ్ బ్యాటరీతో భారతదేశపు స్లిమ్ స్మార్ట్ఫోన్. 120 వాట్ల ఫ్లాష్ఛార్జ్తో కలిపి, ఇది నిరంతరం పని, వారి రోజువారీ జీవితాన్ని నావిగేట్ చేసే వినియోగదారులకు మద్దతు ఇస్తుంది. మేక్ ఇన్ ఇండియా'కు ఐక్యూ ఇచ్చిన నిబద్ధతను కొనసాగిస్తూ, ఐక్యూ నియో 10 ను వివో గ్రేటర్ నోయిడా ప్లాంట్లో తయారు చేయనున్నారు. అలాగే, తన విలువైన కస్టమర్లకు ఇబ్బంది లేని అమ్మకాల అనంతర సేవా అనుభవాన్ని నిర్ధారించడానికి, ఐక్యూ వినియోగదారులు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 670 ప్లస్ కంపెనీ యాజమాన్యంలోని ఏదైనా సేవా కేంద్రాలను సందర్శించవచ్చు.



## శస్త్రచికిత్స చేయించుకున్న కొసరాజును పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు మే 14 మేజర్ న్యూస్:** పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలో కొసరాజు వెంకటేశ్వరరావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారి గృహమునకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కైలే



**పెదపారుపూడి మే 14 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం వింజరంపాడు గ్రామ వైసిపి నాయకుడు బొడ్డు రమేష్ కుమారుని నిశ్చితార్థ వేడుకలలో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. మంగళగిరిలోని భావనా ఋషి కల్యాణ మండపంలో బుధవారం జరిగిన నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత




**పమిడిముక్కల మే 14 మేజర్ న్యూస్ :** పాడి పరిశ్రమ ప్రగతికి, పశుపోషకుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పమిడిముక్కల మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో పశు వైద్యశాల వద్ద బుధవారం రైతులకు సబ్సిడీపై పశుదాణాను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో పథకాలను అందిస్తోందని, అందులో భాగంగా పశు దాణాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. 50 కిలోల దాణా 1110 రూపాయలు కాగా 50శాతం సబ్సిడీ పోగా మిగిలిన 555 రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకటేష్, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు కొల్లిపర శివశంకర్ (బాబి), చిగురుపాటి జగదీష్, కొల్లిపర వెంకటేశ్వరరావు, కె. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 51 ఎకరాల దేవాలయ భూమికి టెండర్ కం బహిరంగ వేలం

**నందిగామ, మే 14, మేజర్ న్యూస్:** మండలం లోని లింగాలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 17వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు అమ్మవారి ఆలయానికి చెందిన సుమారు 51 ఎకరాల భూమికి టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నారాయణ నరసింహామూర్తి ఆలయ వంశపారం ధర్మకర్త చిరుమామిళ్ల లక్ష్మీ సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు పాల్గొనాలని కోరారుఆలయ ప్రాంగణంలో 17వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.. అదేవిధంగా ఈనెల 19వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.ఆయా చీరల వేలంపాట హుండీ కానుకల లెక్కింపులో భక్తులు ప్రజలు పాల్గొనాలని ఈవో నరసింహామూర్తి కోరారు.

# యార్లగడ్డ చొరవతో విద్యుత్ ప్రమాద మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గన్నవరం (బాపులపాడు), మే 14, మేజర్ న్యూస్ :** విద్యుత్ ప్రమాద మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో నష్టపరిహారం అందింది. బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామానికి చెందిన మరీదు గోవిందులు (33 ) ఈ ఏడాది జనవరి నెల 12 వ తేదీ విద్యుత్ షాక్ గురై ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తె లు ఉండగా కుటుంబ పెద్ద మరణంతో వీరిద్దరు అనాథలుగా మిగిలారు. దీంతో ఈ కుటుంబ దుస్థితిని బండారు గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కొండేటి నాగరాజు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మృతుని భార్య పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మృతుని కుటుంబానికి పరిహారం అందించాలని ఆదేశించారు. మృతుని కుటుంబ సభ్యులకు సహకరించాలని తన వ్యక్తిగత సిబ్బందిని ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశించారు. ఈ మేరకు విద్యుత్ శాఖ నియమ నిబంధనల ప్రకారం గోవిందులు మృతిపై విచారణ జరిపిన అధికారులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు నిర్ధారించుకొని అతని కుటుంబానికి రాష్ట్ర విద్యుత్ శాఖ తరఫున రూ.5 లక్షల రూపాయల పరిహారాన్ని మంజూరు చేశారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఉండగా మృతుడు మరీదు గోవిందులు కుటుంబ సభ్యులైన అతని భార్య మరీదు వందన, కుమార్తె మరీదు ప్రణయ స్థానిక నాయకులతో కలిసి గౌరవ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును కలిసి తమ కుటుంబానికి అండగా నిలిచి పరిహారం అందే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారికి ఏ కష్టం వచ్చినా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ తరఫున మరికొంత ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తానని మృతుని కుటుంబ సభ్యులకు యార్లగడ్డ హామీ ఇచ్చారు.

# గుడివాడ ఎపిఎస్ఎస్డిసి జాబ్ మేళాకు 475 మంది హాజరు

### 183 మంది ఉద్యోగాలకు, 74 మంది పైస్థాయి ఇంటర్వ్యూలకు ఎంపిక




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను బుధవారం గుడివాడలోని ఏఎన్నార్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించినట్లు ఉపాధి అధికారి, డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఏపీ యస్ యస్ డీసీ సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సు, గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, సీయంఆర్ షాపింగ్ మాల్, ప్రాంప్ట్ పర్సొన్నెల్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించగా 475 మంది అభ్యర్థులు ఇంట ర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 183 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, 74 మందిపై స్థాయి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ పి.జె.ఎస్.కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, ట్రెజరర్ కృష్ణ ప్రసాద్, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ తుర్లపాటి మధు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.నాగేంద్ర కుమార్, యన్ సీయస్ వైపీ జయరాజు, ఏపీ యస్ యస్ డీసీ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కావ్య, రాహుల్, రాజేష్, చంద్రశేఖర్, సుజిత్, ప్రశాంత్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సమస్యపై 19న ధర్నాలను జయప్రదం చేయండి

### జిల్లా సమితి కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపు



**మొవ్వ, మేజర్ న్యూస్ :** పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కృష్ణా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని జిల్లా సమితి కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కూచిపూడి-పెదపూడి సెంటర్లోని సిపిఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఆయన ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు జరగటంలేదని,సూపర్ సిక్స్ పథకాలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగమైన రేషన్ బియ్యం వ్యాపారంలో ఇప్పటివరకు రేషన్ మాఫియా ఉండగా ఇప్పుడు సిండికేట్లు రంగ ప్రవేశం చేశాయని వార్తలు వస్తున్నాయని. వీరికి అధికార పార్టీ రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. పేదలకు వస్తున్న బియ్యం కొంతమంది అధికార పార్టీ వారు అధికారులు కలసి వేలకోట్లను అక్రమంగా సంపాదిస్తున్నారు అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సరి చేసేందుకు వెంటనే ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ శతజయంతి ఉత్సవాల సంవత్సరంలోనే పార్టీ మహాసభలు జరుపుకుంటున్నామని, శాఖ ఉన్న ప్రతి గ్రామంలో అమర వీరులను స్మరించుకునే విధంగా శాఖ మహాసభలు జరపాలని పిలుపునిచ్చారు. అలాగేస్థానిక సమస్యలపై పోరాటానికి ఈ మహాసభలు వేదిక కావాలని అన్నారు. పామర్రు నియోజకవర్గ సమితి సభ్యుడు లింగమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కృష్ణాజిల్లా సమితి సహాయ కార్యదర్శి అడ్డాడప్రసాద్, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, సమితి సభ్యులు కాకర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ హాలిడే క్యాంపుల ద్వారా జ్ఞానవృద్ధి

**పిల్లలకు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం కలుగుతుంది**

**నగర మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని బుధవారం మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు పర్యవేక్షించి మీడియాతో మాట్లాడుతూ. వేసవి సెలవుల శిక్షణ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాన వృద్ధి తో పాటుగా పిల్లలు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం కలుగుతుంది అన్నారు. ఈ వేసవి శిక్షణా తరగతుల ద్వారా పిల్లలు స్నేహితులతో మమేకమై, కొత్త స్నేహితులను ఏర్పరచుకుని పిల్లలు సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెరిగి, సవాళ్లను ఎదుర్కొని విజయవంతంగా ముందుకు సాగినప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుంది అన్నారు. వేసవి సెలవుల శిక్షణ ద్వారా ఆరోగ్యకరమైన జీవనం, శారీరక వ్యాయామాలు, ఆటల ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది అన్నారు. ఇక్కడ సమ్మర్ క్యాంపులో నేర్పించే చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్, శ్లోకాలు జనరల్ నాలెడ్జ్, కరాటే, బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, కూచిపూడి నృత్యం వంటి కార్యాచరణల ద్వారా సృజనాత్మకత ప్రోత్సహించబడుతుంది అన్నారు. వేసవి శిక్షణ తరగతుల ద్వారా 45వ డివిజన్‌లో గల ఈడేపల్లి శాఖ గ్రంధాలయమునందు పిల్లల అభివృద్ధికి సహాయపడే మంచి అవకాశాలు ఇస్తున్నందున నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు అభినందించారు. ఈడేపల్లి శాఖ గ్రంధాలయానికి సంబంధించిన వేసవి శిక్షణ తరగతులను నిర్వహించుకోవడానికి వసతిని ఏర్పాటు చేసిన సహాయ పౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి శిక్షణ తరగతుల క్యాంపును పర్యవేక్షించడానికి విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజును 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, ఈడేపల్లి శాఖ గ్రంధాలయ నిర్వహకురాలు కోన వెంకటేశ్వరమ్మలు కమిషనర్ బాపిరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, ఈడేపల్లి శాఖ గ్రంథాలయ నిర్వాహకురాలు కోన వెంకటేశ్వరమ్మ లతోపాటుగా ఉపాధ్యాయులు హరి శ్రీ, శేషగిరిరావు, కేశవ పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సర్పంచ్ చప్పిడి సమీరా**



పెదపారుపూడి మే 14 మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ చప్పిడి సమీరా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెదపారుపూడి పశువైద్యశాల ఆవరణలో రైతులకు సబ్సిడీపై పశుదాణా పంపిణీ చేశారు. అనంతరం పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు నరసింహారావు మాట్లాడుతూ రైతులకు 50 శాతం సబ్సిడీపై సమీకృత దాణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎస్సీ, బీసీ, ఓసి, అందరూ అర్హులేనన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులు భారత్ పశుదన్ యాప్ లో రైతు పేరు రిజిస్టర్ చేసుకుని ఉండాలన్నారు. 50 కిలోలు దాణా సంచి పూర్తి ధర రూ. 1110లు కాగా ప్రభుత్వం సబ్సిడీ రూ 555 మినహా యిస్తే కేవలం రూ. 555 లకు మాత్రమే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ పునుకొల్లు రత్న ప్రసాద్ ( నాని), పశు వైద్యులు డాక్టర్ జయంత్, నాయకులు చప్పిడి కిషోర్, నాగదేశి జయరాజు, దగాని లెనిన్, మేడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం






**బంటుమిల్లి మేజర్ న్యూస్:** రైతులతో పాటు పాడి రైతులను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత ప్రసాద్ అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం భాగంగా కృత్తివెన్ను, బంటుమిల్లి రైతులకు రూ. 25.74 లక్షల విలువగల వ్యవసాయ పనిముట్లను రాయితీపై బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పంపిణీ చేశారు. కృత్తివెన్ను, గూడూరు మండలాలలో రైతులకు పవర్ స్ప్రేయర్లు, దమ్ము సోట్లు, రోటవేటర్స్ పంపిణీ చేశాను. అనం తరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన పాడి రైతులకు రాయితీపై దాణా పంపిణీ చేసారు. సందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పశువులను పెంచే రైతులందరికీ 1110 విలువైన దానా బస్తాలను 50% రాయితీతో 555 రూపాయలకు అందజేస్తున్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పామర్రు మే 14 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ ఎన్టీఆర్ కాలనీ శ్రీ కోదండ రామాలయం లో బొమ్మారెడ్డి సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కుమార్ రాజాకు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని, భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు.

## శ్రీకాకుళం కరకట్టపై బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ప్రయాణికుల విశ్రాంతి కోసం బస్సు షెల్టర్ నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం కరకట్ట పై కొండవీటి పాండురంగారావు సీతారావమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు సురేంద్ర కుమార్ మాధవి దంపతుల రూ 3 లక్షల ఆర్థిక సహకారంతో బస్ షెల్టర్ నిర్మించారు బస్సు షెల్టర్ ను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. యువనేత మండ మండలి వెంకట్రాం, మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు ఘంటసాల ఏఎంసి చైర్మన్ తోట కనకదుర్గ, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు సుగ్గుణ పవన్ కుమార్, టిడిపి నాయకులు పాటిబండ్ల నరేష్, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ డెమో



**రెడ్డిగూడెం, మే 14, మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జె.సుశీలా దేవి ఆధ్వర్యంలో బుధవారం విసన్నపేట ఫైర్ స్టేషన్ సిబ్బంది వారు రెవెన్యూ, పంచాయితీరాజ్, వైద్య, వ్యవసాయ,ఐకేపీ సిబ్బంది, ప్రజలతో కలిసి మాక్ డ్రిల్ డెమో నిర్వహించారు. ఈ డెమోలో అనుకోకుండా గ్యాస్‌తో మంటలు సేలరేగినపుడు మహిళలు, కుటుంబ సభ్యులు మంటలు ఎలా ఆర్పాలి, ఒకవేళ చేతులు ఇతర శరీర భాగములు మంటల్లో కాలిన యెడల వారిని ఎలా రక్షించుకోవాలి అని 10 రకాల విధానాలపై ఫైర్ సిబ్బంది స్వయంగా వారి సిబ్బంది తో మాక్ డ్రిల్ రూపంలో అందరికీ అవగాహన కల్పించేలా డెమోను నిర్వహించారు. అలానే అక్కడ ఉన్న అన్ని డిపార్ట్మెంట్ ల సిబ్బం దితో ముఖాముఖి జరిపియున్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ రమణ, డాక్టర్. మణిబాబు, డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్,ఏవో సురేష్ కుమార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, గంధం పుల్లయ్య, ఐకేపీ ఏపీఎం రామకృష్ణ, ఎఇఓ పవన్, గ్రామ రెవిన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు, విఏఏలు, ఏయన్ యంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## గన్నవరం ముఖ చిత్రాన్ని మార్చే పనులు వేగవంతం చేయండి

**గన్నవరం, మే 14, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి డివైడర్, ఫుట్ పాత్ ల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సుందరీకరణ పనుల ప్రగతి పై విజయవాడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బుధవారం మధ్యాహ్నం సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమావేశం అ య్యారు. ఈ సందర్బంగా వెంకట్రావ్ మాట్లాడుతూ అమరావతి రాకపోకలు సాగించేందుకు అందుబాటులో ఉన్న ఏకైక విమానాశ్రయం గన్నవరం కావ టంతో తరచూ పారిశ్రామికవేత్తలు, విఐపిలు వస్తున్నందున సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. డివైడర్ పై మొక్కలు లేని చోట మొక్కలు నాటాలని, ఫుట్ పాత్ లపై కుండీలు ఏర్పాటు చేసి వాటిలో మొక్కలు పెట్టాలని సూచించారు. డివైడర్ లకు ఆకర్షణీయమైన రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎన్ టి ఆర్ జిల్లా డిపివో, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఆర్జేసీలో కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థికి స్టేట్ 5వ ర్యాంక్



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఎపిఆర్జేసీలో కొమ్మారెడ్డి విద్యార్థి స్టేట్ 5 వ ర్యాంక్ సాధించాడు. బుధవారం విడుదలైన ఎపిఆర్జేసీలో–2025 ఫలితాలలో కృష్ణా జిల్లా బంటుమిల్లికి చెందిన కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థి తిరుమాని యుగేంద్ర వర్మ స్టేట్ 5వ ర్యాంక్ సాధించాడు. ఇది కాకుండా 1000 లోపు మరో 4 ర్యాంకులు సాధించి విజయభేరి మో గించారు. తమ పాఠశాల విద్యార్థులు 1000 లోపు ర్యాంకులు మొత్తం 5 గురు విద్యార్థులు సాధించారు. వీరితో పాటు మొత్తం 20 మంది విద్యార్థులు 10000లోపు ర్యాంకులు సాధి చారు. ఒకే స్కూల్ నుండి స్టేట్ 5 వ ర్యాంక్ తో పాటు 5 గురు విద్యార్థులు 1000 లోపు స్టేట్ ర్యాంకులు ఎంతో ఆనందంగా ఉందని, ఇంతటి అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదం డ్రులను, ఇంతటి ఘనవిజయానికి కృషి చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.

## కొల్లూరిని సత్కరించిన దళిత నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులు అయిన కొల్లూరి వెంకటేశ్వరరావును అవనిగడ్డ నియోజకవర్గ దళిత నేతలు ఘనంగా సత్కరించారు. బుధవారం స్థానిక నియోజవర్గ పార్టీ కార్యాలయంలో మోపిదేవి మండల కప్తానుపాలెం గ్రామానికి చెందిన దళిత నాయకులు దోకిపర్తి బాలకోటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్, చాట్రగడ్డ భరత్, కొల్లూరి వాసు, గుంటూరు వినయ్,నాగిడి రాంబాబు, నీల మనోహర్,గూడపాటి వీరబాబులు కొల్లూరి వెంకటేశ్వరరావు ను కలిసి శు భాకాంక్షలు తెలిపి సత్కరించారు.. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని అందుకు కొల్లూరి వెంకటేశ్వరరావు ను అవనిగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించడమే నిదర్శనమని ఈ సందర్భంగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ అన్నారు.

# వరుసగా ఐదోసారి లోక్‌సభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఎంపీ బాలశౌరి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో 4 సం.లు లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా పదవీ భాధ్యతలు నిర్వహించిన మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి, కూటమి ప్రభు త్వంలో మరోసారి కూడా చైర్మన్ పదవి వరించింది. లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఎంతో సమర్థవంతంగా పదవి బాధ్యతలు నిర్వ హించి, అటు ఉన్నతాధికారులతోనూ, ఇటు కేంద్రం ప్రభుత్వంలోని పెద్దల తోను సత్సంభందాలు నెలకొల్పడంలో చూపించిన చాకచక్యం వారికి మరో సారి ఈ చైర్మన్ పదవి దక్కేటట్లు చేసింది. గతంలో లోక్‌సభ సబార్డినేట్ లెజి స్లేషన్ కమిటీ చైర్మన్ గా చాలా తక్కువ సమయంలో ఎక్కువ సమావేశాలు నిర్వహించిన ఘనత కూడా ఎం పి బాలశౌరి ఖాతాలో ఉండటం గమనార్హం. గత పదవీ కాలంలో 38 రకాల వివిధ సంస్థలతో సుమారుగా 80 పైగా సమావేశాలను నిర్వహించి వారి సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఎంతో ఓర్పుతో,నేర్పుతో, కమిటీలో అందరి సభ్యుల సహకారం తీసుకుంటూ,కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యాలతో ఎన్నో సమావేశాలు నిర్వహించి, అక్కడి సమస్యలను కూలంకషంగా అర్థం చేసుకొని, తగిన పరిష్కార మార్గాలు వెదకడంలో ఎంతో ప్రతిభ కనపరచడం వలననే, మరొకమారు కూటమి ప్రభుత్వంలో అదే అధ్యక్ష పదవి వరించ డం జరిగింది. మూడుసార్లు లోక్ సభ సభ్యునిగా ఎన్నికైన ఎంపి బాలశౌరి యొక్క సేవలను గుర్తించిన జనసేనాని పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ లోక సభ ఫ్లోర్ లీడర్ గా నియమించ డమే కాకుండా, ఇంకోసారి లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు, ఇందుకు సహ కారం అందించిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు, కూటమి పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవీకాలంలో కుడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైనమేర శక్తివంచన లేకుండా పాటుపడతానని, కమిటీలోని అందరు గౌరవ సభ్యుల సలహాలు, సూచనలు తీసుకొని, వారి యొక్క అనుభవాన్ని ఉపయోగించుకొని లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు.

## పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో బ్ర హ్మోత్సవాల్లో భాగం గా బుధవారం పూర్ణా హుతితో ఉత్సవాలు వైభవంగా ముగిశా యి. ఆగమ పండితు లు దివి పార్థ వెంకట రామ శ్రీనివాసచార్యులు బ్రహ్మత్వంలో నిత్య హోమం విశ్వ బలి మౌనబలి కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణకర్తలైన పోతరాజు పవన్ కుమార్ సుమిత్ర దంపతులచే పలు రకాల ద్రవ్యాలతో పూర్ణాహుతి నిర్వహించారు అనంతరం ధ్వజారోహణం బృహస్పతి పూజ కంకణ విసర్జన ఆచార్య సంభావన మహా ఆశీర్వచనం జరగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు పోతరాజు భాస్కర రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు ఏర్పాటులను పర్యవేక్షించారు,

## పడిపోయిన మహిళ సురక్షితం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ఒకటవ వార్డు చెందిన 50సంవత్సరాల వయసు కలిగిన చరిత అనే మహిళ బుధవారం ఉదయం ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద పక్కనే ఉన్న పంట కాలువలో పడిపోవడంతో స్థానికులు వెంటనే స్పందించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. పిఎస్ వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది సహకారంతో తాడు సహాయంతో ఒడ్డుకు చేర్చి 108 కు సమాచారం ఇచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. అయితే సాయంత్రం వరకు ఈ చరిత కుటుంబ విషయాలు పూర్తిస్థాయిలో చెప్పలేకపోవడంతో వారి కుటుంబం, బంధుమిత్రులు కానీ ఎవరు రాకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలలోని చికిత్స పొందుతుంది అని ఫైర్ అధికారి చెప్పారు,




## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్ రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పంచాయతీ కార్మికులకు రూ.21వేల జీతం, టెండర్ల రద్దుకై ఈనెల 20వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి బుధవారం సమ్మె కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీ యూ) ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశాలు నిర్వహించి సమ్మె ఆవశ్యకతను తెలియచేశారు. చల్లపల్లి, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శులు పివి. మా ధవేంద్రరావు, ఉమామహేశ్వరరావులకు కార్మికులతో కలిసి 20వ తేదీన దేశ వ్యాప్త సమ్మె నోటీసును అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు కనగాల ప్రసాద్, శాతంల జయలక్ష్మి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల మృతిచెందిన టీడీపీ నేత రావి వేణుగోపాలకృష్ణ (వేణు) కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం పరామర్శించారు. స్థానిక బాలాజీ అపార్ట్మెంట్లోని వేణు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేణు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేణు బావ, ప్రముఖ న్యాయవాది యలమంచిలి సుబ్బారావును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు సజ్జా చలపతిరావు, షేక్ నబీఘోరి, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, బత్తుల ప్రసాద్, రావి రాజు, జనసేన నేత బొందలపాటి వీరబాబు తదితరులు ఉన్నారు.

# పాడిపరిశ్రమకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగం తర్వాత పాడిపరిశ్రమకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుపోషకులకు 50శాతం సబ్సిడీపై సమీకృత దాణా పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతు వ్యవసాయంతోపాటుగా పశుపోషణను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా గోకులాలు, నీటితొట్టెల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి కాలువల అభివృద్ధి పనుల సమయంలో నిధులు సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలన చేయాలనీ, లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పశువుల ఆసుపత్రి భవనాలు, డాక్టర్ల సమస్యలు తన దృష్టికి వచ్చాయనీ, డిప్యుటేషన్పై ఇతర ప్రాంతాల్లో పనిచేసే వైద్యులను వెనక్కి రప్పించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకుని పశుపోషణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చల్లపల్లి సబ్డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ మాట్లాడుతూ, భారత్ పశుధన్యాప్లో నమోదై, తెల్ల రేషన్కార్డు ఉన్న పశుపోషకులకు మాత్రమే ఈ దాణా సబ్సిడీపై లభిస్తుందన్నారు. 50 కిలోల దాణా రూ.1110 కాగా, సబ్సిడీపై రూ.555కు పశుపోషకులకు అందిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో జనరల్ కేటగిరీకి 10వేల కిలోలు, ఎస్సీ కేటగిరీకి 6300 కిలోలు, మోపిదేవి మండలంలో జనరల్ కేటగిరీకి 9వేల కిలోలు, ఎస్సీ కేటగిరీకి 6450 కిలోలు కేటాయించినట్లు వివరించారు.పశువైద్యాధికారి డాక్టర్ పి.మనోజ్కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీభోరీ, చల్లపల్లి ప్రముఖులు సజ్జా చలపతిరావు, డాక్టర్ నందకిషోర్, రావి చిట్టి, బొందలపాటి వీరబాబు, రావి రాజేశ్వరరావు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలకు

## అవనిగడ్డ డిపో నుండి ప్రత్యేక సర్వీసులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కాళేశ్వర క్షేత్రంలో ఈనెల 15 నుండి 26వ తేదీ వరకు జరగనున్న సరస్వతీ నది పుష్కరాలకు ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ అవనిగడ్డ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కె హనుమం తరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులు 21వ తేదీ సాయంత్రం అవనిగడ్డలో బయలుదేరి ఉదయం కాళేశ్వరం చేరి అక్కడ నుండి సరస్వతి నది పుష్కర స్థానం ఆచరించి కాళేశ్వరుని దర్శనం అనం తరం రామప్ప దేవాలయం, వరంగల్ నగరంలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం సందర్శించుకుని 23వ తేదీ అవనిగడ్డ వచ్చే విధంగా ఒక్కొక్కరికి పోస్ట్ చార్జీ మాత్రం 2000 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. అంతే కాకుండా భక్తులు గ్రూపుగా వారు కోరిన రూట్లో అందుబాటులో ఉన్న దేవాలయాలను దర్శించుకునే విధంగా కూడా వారి గ్రామం నుండి బస్సులు బయలు దేరే విధంగా ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందన్నారు.

## కృష్ణాజిల్లా చరిత్ర చాటి చెప్పేలా మసుల బీచ్ ఫెస్ట్

(మొదటిపేజీ తరువాయి)



గోల్డ్ కవరింగ్ వర్క్స్తో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి కబడ్డీ, కయాకింగ్లో పాల్గొనేందుకే సుమారు 2 వేల మంది క్రీడాకారులు వస్తున్నారని తెలిపారు. హెలికాప్టర్ రైడ్స్, పారా గ్లైడింగ్, స్కూబా డ్రైవింగ్, మోటార్ స్పోర్ట్స్ లాంటివి కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్యూజ్ మెంట్ పార్కులు, ఫ్లవర్ షో, మ్యూజికల్ ఫౌంటెయిన్ ఏర్పాటు ద్వారా చిన్నారులకు ఉత్సాహవంతమైన కర్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానికంగా దొరికే ఆహార పదార్థాల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్టులు కూడా ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సినీ మ్యూజికల్ నైట్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రతినిధులు కూడా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అవకాశంగా తీసుకుని శాశ్వత నిర్మాణ పనులు కూడా చేపడుతామన్నారు. కేంద్రం నుండి స్వదేశీ దర్శన్ పథకం ద్వారా రూ.120 కోట్ల నిధులకు ప్రతిపాదనలు కూడా పంపించాం. తద్వారా మంగినపూడి బీచ్ పరిసరాల్లో రిసార్టులు, స్టార్ హోటళ్ల నిర్మాణానికి అవకాశం లభిస్తుంది. గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నాన్ని మలిచేలా ఈ బీచ్ ఫెస్టివల్ను మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# పూర్తి వివరాలను నమోదు చేయండి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 14, మేజర్ న్యూస్ :** బంగారు కుటుంబాల మార్గదర్శకుల ఎంపికకు ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మాట్లో పూర్తి వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మిశ అధికారులను ఆదేశించారు. పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ భాగస్వామ్యం) అమలులో భాగంగా బంగారు కుటుంబం– మార్గదర్శి, కుటుంబ సమగ్ర సమాచార వివరాల నమోదుపై బుధవారం ఎంపీడీఓలు, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ఎం,మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికాన్ని సమూలంగా నిర్మూలిద్దామనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ప్రవేశపెట్టిన పీ4 విధానం అమల్లో అధికారుల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలోని 604 సచివాలయాల పరిధిలో 86వేల 398 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని అన్నారు. వీటిలో నగరపాలక సంస్థ పరిధిలోని 286 సచివాలయాల పరిధిలో 46వేల 169 కుటుంబాలు ఉన్నాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మాట్లో నమోదు చేసేలా ఫ్లాష్ సర్వే




జరగాలన్నారు. పి 4లో ప్రతి కుటుంబం యొక్క వివరాలు సమగ్రంగా తయారుచేసి సిద్ధం చేయాలన్నారు.

అదే సమయంలో మార్గదర్శకుల మ్యాపింగ్ నిర్వహించాల న్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా మన జిల్లాలోనే సమగ్ర వివరాల నివేదికతో సిద్ధంగా ఉండి కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలనన్నారు. ప్రతి మండలంలోని సచివాలయాల పరిధిలో వివరాలను నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఫార్మెట్లో ముఖ్యంగా బేసిక్ ఫ్యామిలీ డేటా, ప్రస్తుత సామాజిక ఆర్థిక పరిస్థితులు, వారి అవసరాలు, జీవనోపాధి మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలు ఔత్సాహిక మార్గదర్శకుల ఎంపిక తో సూక్ష్మస్థాయిలో మ్యాపింగ్ రూపొందించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ముందుగానే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సిద్ధం చేయడం ద్వారా ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేద వర్గాలకు అందించే సహాయం పూర్తిస్థాయిలో సద్వినియోగం అవుతుందని, తద్వారా స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# దసరాలోగా చేనేత సహకార ఎన్నికలు

- త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ అమలు
- రూ.5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేస్తాం
- 3 నెలలకోసారి ఆప్కో ద్వారా చేనేత దుస్తుల కొనుగోలు
- ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట
- వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై విస్తృత ప్రచారం
- సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**విజయవాడ,మేజర్ న్యూస్:** దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతలకు త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయనున్నామన్నారు. చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, చేనేత దుస్తుల అమ్మకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్ లో రాష్ట్రంలో నలుమూలల నుంచి వచ్చిన నేతన్నలతో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సవిత బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేనేత రంగ అభివృద్ధికి సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేతల అభివృద్ధికి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. నూతన డిజైన్ల తయారీలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తయారైన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మినీ క్లస్టర్లు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం 92,724 మందికి రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామన్నారు.

**దసరాలోగా సహకార సంఘ ఎన్నికలు**

చేనేత సహకార సంఘాల బలోపేతానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా సహకార సంఘ ఎన్నికలు నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం సమాయ త్తమవుతోందన్నారు. దసరాలోగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహిం చనున్నామన్నారు. నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుతో పాటు నిద్రావస్థలో ఉన్న సంఘాలను క్రియాశీలకంగా పనిచేసేటట్లుచర్యలు తీసుకుంటున్నామన్నారు.

**3 నెలలకోసారి ఆప్కో ద్వారా కొనుగోలు**

నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం నేతన్నల నుంచి ఆప్కో ద్వారా ఆరు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇకపై మూడు నెలలకోసారి దుస్తులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు బకాయిలను కూడా విడతలవారీగా చెల్లించున్నామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద కేటాయించిన రూ.5 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలిపారు.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో చేనేతలకు పెద్దపీట**

ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ పార్కుల్లో యూనిట్ల స్థాపనకు నేతన్నలకే పెద్దపీట వేస్తున్నామన్నారు. వర్క్ షెడ్ల ఏర్పాటుకు చేయూతనందిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో చేనేతలకు అదనంగా రూ.50 వేలు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ లో ఉన్న ఎన్.హెచ్.డి.ఎస్. రీజనల్ కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందజేస్తామని, సీఎం చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయుగమని మంత్రి సవిత తెలిపారు.

**వారానికోసారి చేనేత దుస్తుల ధరించడంపై ప్రచారం**

చేనేత అమ్మకాలు పెరిగేలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలోనూ ఎగ్జిబిషన్లు ఏర్పాటుచేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. చేనేత దుస్తులకు మరింత ప్రాచుర్యం కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఓ నిర్ణయం తీసుకోనున్నాయన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒకరోజు చేనేత దుస్తులు తప్పనిసరిగా ధరించేలా రెండు ప్రభుత్వాలు త్వరలో ఓ పిలుపునివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి నిధుల కేటాయింపు పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీ చేనేత రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్స్ శాల మాదిరిగా అన్ని జిల్లాల్లోనూ వీవర్స్ శాలలు ఏర్పాటు చేసి కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 2.50 లక్షల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. చేనేతలకు బడ్జెట్ లో కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ-కామర్స్ మాధ్యమంలో అమ్మకాలు జరపడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నూతన డిజైన్ల కోసం స్థానిక చేనేత కార్మికుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. సంచార వాహనాల ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో నిరంతరం పని కల్పించి మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం చేనేత, జౌళీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ను మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, అధికారులు సందర్శించారు. ధరలు, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి, సెర్ప్ సీఈవో కరుణ, ఆప్కో వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ అబద్దయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారస్తుల సర్వే ప్రారంభం





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** తాజాగా జరిగిన స్ట్రీట్ వెడ్డింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా వీధి వ్యాపారస్తుల సర్వేను మంగళవారం నుండి నిర్వహిస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2018 సర్వే ప్రకారం 17,282 వీధి వ్యాపారస్తుల ఉన్నారని, 2025 వారిలో ఇంకా ఎంతమంది వీధి వ్యాపారస్తులుగా ఉంటున్నారు, వారు కాకుం డా ఇంకా కొత్తవారు ఎవరైనా విధుల్లో వ్యాపారం చేస్తున్నారా వంటి అంశాలను 286 సచివాలయాల పరిధిలో ఉన్న 286 వెల్ఫేర్ సెక్రెటరీస్ ఎన్యూమరేటర్స్‌గా, ఆరు సూపర్వైజర్ల ఆధ్వర్యంలో, 3 జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో సర్వేను వెండర్ కనెక్టర్ యాప్ ద్వారా చేస్తున్నారని తెలిపారు. వివిధ విధి వ్యాపారస్తుల అసోసియేషన్ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, ఆర్పీలకు, స్వయం సహాయక సంఘాలకు, వీధి వ్యాపారస్తుల సర్వే గురించి సమాచారం అందించారని, నగర పరిధిలో గల అన్ని వీధి వ్యాపారస్తుల సర్వే ముగిసిన తదుపరి గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా వీధి వ్యాపారస్తులకు 45 అంశాలతో కూడిన నివేదికను సేకరిస్తారని, వారికి వారి కుటుంబ సభ్యులకు విధి వ్యాపారంతోనే జీవనోపాధి ఉందన్న ధ్రువీకరణ పత్రం సర్వేలో భాగమని తెలిపారు.

తద్వారా అసలైన వీధి వ్యాపారస్తులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సర్వేను త్వరలోనే పూర్తి చేసి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి వ్యాపారస్తులు ఎంతమంది ఉన్నారో తెలుసుకొని వరిలో ఎంతమందికి గుర్తింపు కార్డులు ఉన్నాయి, ఇంకా ఎంతమందికి గుర్తింపు కార్డులు రావా ల్సిన ఉన్నాయి, వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి లేనివారికి గుర్తింపు కార్డులను కల్పిస్తామని తెలిపారు.

# నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరాన్ని గుంతలు లేని నగరంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మిల్క్ కాలనీ క్రాంబే రోడ్ సింగ్ నగర్ పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ పైన గుంతలను ఎప్పటికప్పుడు సచివాలయం సిబ్బంది తమతమ సచివాలయం పరిధిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటూ రోడ్ల పైన ఎటువంటి గుంతలు లేకుండా చూసుకోవాలని అన్నారు. సింగ్ నగర్ ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న పార్కులో ప్రవేశ ద్వారమును ఏర్పరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించే విధంగా పార్కులోని మొక్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్ ని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు రోడ్లపై ఉన్న వ్యర్థాలను తీసివేయాలని, గార్బేజ్ పాయింట్స్ పై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జిచేస్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, ఛీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు...

# నగరంలో విస్తృతంగా వాహన తనిఖీలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై, వాహనాధారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్, లా & ఆర్డర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో వాహనదారులపి విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం 05.00 గంటల నుండి 07.00 గంటల వరకు నగరం లోని ముఖ్య ప్రదేశాలు అయిన భవానిపురం సీతారా సెంటర్, గొల్లపూడి, ఒన్ టౌన్ అమ్మ హోటల్ సెంటర్, టూ టౌన్ పాముల కాలువా సెంటర్, నున్న భవానిభార్, కండ్రిక సమీపంలలో, జగ్గయ్య పేట ఎన్.టి.ఆర్.సర్కిల్, కంచికచెర్ల, మైలవరం, మొదలగు ఏరియాలలో పోలీసు అధికారులు వాహనాలు తనిఖీలు నిర్వహించి, వాహనధారులకు హెల్మెట్ అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో హెల్మెట్ ధరించని వాహనదారులను హెల్మెట్ వలన ఉపయోగాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న జరిమానాలను వెంటనే చెల్లించాలని, మీ ఫోన్ లోనే జరిమానాలు చెల్లించవచ్చు అని తెలియజేస్తూ హెల్మెట్ పెట్టుకోకపోతే జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. కావున మోటార్ సైకిల్ వాహనాధారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరిస్తారని ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కోరారు.






## సరస్వతి నది పుష్కరాలకు ప్రత్యేక బస్సు

**గన్నవరం, మే 14, మేజర్ న్యూస్ :** ఈ నెల 15 నుండి జరుగుచున్న సరస్వతి నది పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం గన్నవరం డిపో నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుపబడుచున్నది. ఈ బస్సు వరంగల్ భద్రకాళి దేవాలయం, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం, ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, కాళేశ్వరం మహా కాళేశ్వర ఆలయం దర్శించుకొని పుష్కర స్నానం తరువాత రామప్ప దేవాలయం దర్శించుకోవచ్చును. ఈ బస్సు 21న (బుధవారం) సాయంత్రం గన్నవరం లో బయలుదేరి 24న (శనివారం) ఉదయం తిరిగి గన్నవరం చేరును. కావున భక్తులు ఈ సదావకాశమును వినియోగించుకోవలసినదిగా గన్నవరం డిపో మేనేజర్ కోరుచున్నారు. ఈ ప్రయాణానికి ఛార్జి రూ. 2100/-, 2ప్లస్2 పుష్ బ్యాక్ సూపర్ లగ్జరీ బస్సు, ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కలదు. వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 7382905633 8790996090.

## శ్రీ కొండలమ్మను దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మ వారిని దర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, యలమంచిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఏ సుందరపు విజయ కుమార్ శ్రీ కొండలమ్మ అమ్మవారిని బుధవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంఎల్ఏ విజయకుమార్‌లను దేవస్థానం సిబ్బంది, అర్చక స్వాములు స్వాగతం పలికి అమ్మవారికి విశేషమైన పూజలు చేయించి శాలువాతో సత్కరించి వారికి శ్రీ కొండలమ్మ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదములను అందజేసినారు. గుడ్లవల్లేరు ఎస్.ఐ ఎన్ వి వి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైద్య ఖర్చులకు మానవతావాది ఈశ్వర్ రూ.5వేల సాయం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని పెంజెంద్ర గ్రామంలో ఆస్పత్రి పాలైన నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మగడ్డ రమేష్ కు మానవతావాది తప్పిట ఈశ్వరరావు(గ్రోవెల్ ఈశ్వర్) 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసారు. తాడిచెట్టు పై నుండి పడటం వలన వెన్నుపూస యిబ్బందితో వున్న నిమ్మగడ్డ రమేష్ ను బుధవారం పరామర్శించిన ఈశ్వరరావు వైద్య సహాయం నిమిత్తం 5 వేల రూపాయలు అందించడం జరిగింది. గుడ్లవల్లేరు పరిసర ప్రాంతంలో నిరుపేదల అవసరాలకు, పిల్లల చదువులకు, వృద్ధుల ఆశ్రయతకు, ఆసరాకు అండగా నిలుస్తూ ఎంతో మందిని ఆదరించిన ఈశ్వరరావుకు రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకటట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999